

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 16-08-2025 | సంపుటి - 24 | సంచిక - 101 | రూ : 4 | పేజీలు: 8


## నదీ జలాలపై రాజీ లేదు

### రాష్ట్రానికి రావాల్సిన వాటాలు సాధించుకుంటాం

- గత ప్రభుత్వంలో కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్ల వృథా
- ఇప్పుడు సెంటిమెంట్‌ను రగిల్చి.. విష ప్రచారం
- 2047 నాటికి గేమ్‌ఛేంజర్ కావడమే లక్ష్యం
- అగ్రగామిగా తెలంగాణ.. ఇదే మా విజన్
- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో సీఎం రేవంత్‌రెడ్డి
- గోల్కొండ కోటపై జాతీయ జెండా ఆవిష్కరణ





హైదరాబాద్: ''కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా కోసం రాజీ పడబోం. ఎవరి బెదిరింపులకూ లొంగేది లేదు. తెలంగాణ భూములు సస్యశ్యామలమయ్యాకే.. మరొకరికి నీళ్లు ఇవ్వడం గురించి ఆలోచిస్తాం. నెహ్రూ హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరామసాగర్‌లతోనే రాష్ట్రానికి నీళ్లు అందుతున్నాయి. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసింది. ఆ ప్రభుత్వ హయాంలోనే కట్టడం, కూలడం రెండూ అయ్యాయి. అంత డబ్బును వృథా చేసి.. ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్‌ను రగిలించేందుకు

తరువాయి 2లో



## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం

2లో

- మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన చంద్రబాబు, పవన్, లోకేశ్
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం
- 'స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం
- ఉండవల్లి నుంచి విజయవాడ బస్టాండ్ వరకు సాగిన ప్రయాణం
- దారి పొడవునా సీఎంకు మంగళహారతులతో మహిళల ఘన స్వాగతం
- 'థాంక్యూ సీఎం సర్' అంటూ హోరెత్తిన నినాదాలు

## తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

- పదేళ్లలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలిపారు
- జాతీయ పతాకావిష్కరణలో కేటీఆర్

2లో

## ట్రంప్‌పుతిన్ సమావేశం..

### కనీవినీ ఎరుగని భద్రత!



6లో

## దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'..

## ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ప్రకటన



- 2035 నాటికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థ అభివృద్ధి లక్ష్యం
- కీలక ప్రాంతాలకు పటిష్టమైన భద్రతా కవచం ఏర్పాటు
- శ్రీకృష్ణుడి ఆయుధం స్ఫూర్తితో ఈ మిషన్‌కు నామకరణం
- మారుతున్న యుద్ధ రీతులకు అనుగుణంగా రక్షణ వ్యవస్థ ఆధునికీకరణ

2లో

## దశాబ్దం తర్వాత.. విద్యుత్ సంస్థల్లో నియామకాలు

వివిధ కేడర్లలో 9,849 ఖాళీలు

వాటిలో 75% భర్తీకి ప్రభుత్వం అనుమతి

2లో

## హక్కుల సాధనకు.. వ్యూహాత్మకంగా పాలన

- చివరి ఎకరాకూ సాగు నీరందిస్తాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ఖమ్మం: రాష్ట్రానికి గత పాలకులు చేసిన నష్టాన్ని పూడ్చుతూనే ప్రజల శాశ్వత హక్కుల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యూహాత్మకంగా పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ఆయకట్టులోని చివరి ఎకరాకు సాగు నీరందించాలనే ప్రణాళికలో భాగంగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా సాధనలో రాజీపడబోమని స్పష్టం చేశారు. ఖమ్మంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం భట్టి ప్రసంగిస్తూ... "2047 నాటికి దేశ

తరువాయి 2లో

## సంక్షేమానికి సాటి లేదు, అభివృద్ధికి అడ్డు లేదు: సీఎం చంద్రబాబు

- 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ చేసిన సీఎం
- ఆడబిడ్డలకు కానుకగా ఆర్టీసీ బస్సుల్లో 'స్త్రీ శక్తి' ఉచిత ప్రయాణం ప్రారంభం
- ఏడాది పాలనలో 'సూపర్ సిక్స్' హామీలను సూపర్ హిట్ చేశామన్న చంద్రబాబు
- కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు తిరుగులేదని స్పష్టం
- 2027 డిసెంబర్‌కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటన
- రాష్ట్ర పునర్నిర్మాణమే ఏకైక లక్ష్యంగా ముందుకెళ్తున్నామని వెల్లడి



2లో

# తలైవా రజనీకాంత్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

* చిత్ర పరిశ్రమలో రజనీకాంత్‌కు 50 ఏళ్లు పూర్తి
* సూపర్ స్టార్‌ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ
* రజనీ ప్రయాణం చరిత్రాత్మకమని ప్రధాని కితాబు
* విభిన్న పాత్రలతో తరతరాలుగా చెరగని ముద్ర వేశారని కొనియాడారు
* భవిష్యత్తులోనూ విజయాలు సాధించాలని ఆకాంక్ష



భారతీయ సినీ పరిశ్రమలో తన కంటూ ఓ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న సూపర్ స్టార్ రజనీకాంత్, తన సినీ ప్రస్థానంలో 50 వసంతాలు పూర్తి చేసుకున్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రజినీకాంత్ సినీ ప్రయాణం స్ఫూర్తిదాయకమని, చరిత్రాత్మకమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ, "చిత్ర పరిశ్రమలో కీర్తివంతమైన 50 ఏళ్లు పూర్తి చేసుకున్న రజనీకాంత్‌కు నా అభినందనలు. ఆయన సినీ ప్రయాణం ఒక చారిత్రక మైలురాయి" అని అన్నారు. విభిన్నమైన పాత్రలతో ఆయన కనబరిచిన అద్భుత నటన, తరతరాల ప్రజల హృదయాలపై చెరగని ముద్ర వేసిందని ప్రధాని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా రజనీకాంత్ మరిన్ని విజయాలు అందుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## నదీ జలాలపై రాజీ లేదు



విష ప్రచారం చేస్తున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా.. రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాలు సాధిస్తాం. తెలంగాణ మాగాణాల చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో సీఎం ప్రసంగించారు.

**గాంధీ, నెహ్రూ, అంబేద్కర్‌ల స్ఫూర్తితో...**

''గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్‌ల వంటి మహనీయులు అందించిన స్ఫూర్తితో.. తెలంగాణను ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. రాష్ట్రాన్ని 20 నెలల్లోనే దేశానికి రోల్‌మోడల్‌గా నిలబెట్టాం. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. రూ.13 వేల కోట్లతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. రేషన్ కార్డుల కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే.. ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. జులై 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం.

**రుణమాఫీలో కొత్త చరిత్ర రాశాం**

గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.

## దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'..

**ఢిల్లీ :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ రక్షణ రంగంలో ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు 2035 నాటికి 'సుదర్శన చక్ర' పేరుతో ఒక అత్యాధునిక ఆయుధ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్టు ఎర్రకోట వేదికగా వెల్లడించారు. ఈ శక్తిమంతమైన సాంకేతిక రక్షణ కవచం దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు పూర్తి భద్రత కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు. శ్రీకృష్ణుడి ఆయుధమైన సుదర్శన చక్రం స్ఫూర్తితో ఈ మిషన్‌కు పేరు పెట్టినట్టు ప్రధాని తెలిపారు. ఇది భారత రక్షణ వ్యూహంలో ఒక సాహసోపేతమైన మార్పుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. "మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా, వచ్చే పదేళ్లలో దేశానికి ఒక పటిష్ఠమైన సుదర్శన చక్ర కవచాన్ని నిర్మించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. 2035 నాటికి ఈ జాతీయ భద్రతా కవచాన్ని విస్తరించి, బలోపేతం చేసి, ఆధునికీకరిస్తాం. ఇందుకోసం దేశం 'సుదర్శన చక్ర మిషన్'ను ప్రారంభిస్తుంది" అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మిషన్‌లో భాగంగా శత్రువుల దూకుడును అడ్డుకోవడమే కాకుండా, శక్తిమంతమైన ప్రతిదాడి చేసేందుకు వీలుగా కచ్చితమైన లక్ష్యాలను ఛేదించే వ్యవస్థ, అత్యాధునిక ఆయుధ సంపత్తిని



సమకూర్చుకోనున్నట్టు ఆయన వివరించారు. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలతో సహా దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన ప్రదేశాలన్నింటినీ ఈ జాతీయ భద్రతా కవచం కిందకు తీసుకువస్తామని తెలిపారు. గత పదేళ్లలో అభివృద్ధి చేసిన టెక్నాలజీతో 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్ల దాడులను భారత్ సమర్థవంతంగా నిలువరించిందని ప్రధాని గుర్తుచేశారు. యుద్ధ రంగంలో టెక్నాలజీ ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, భారత సైనిక శక్తిని నిరంతరం మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వయంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళల కోసం ఈ కీలక పథకం నేటి నుంచి అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం ఉండవల్లి నుంచి తాడేపల్లి, కనకదుర్గ వారధి మీదుగా విజయవాడ బస్ టెర్మినల్ వరకు చంద్రబాబు, పవన్, లోకేశ్ బస్సులోనే వెళ్లారు. వీరితో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు ఇతర కూటమి నేతలు కూడా ఈ ప్రయాణంలో పాల్గొన్నారు. మహిళా ప్రయాణికులతో కలిసి ప్రయాణిస్తూ వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. సీఎం, మంత్రులు ప్రయాణిస్తున్న బస్సు వెళ్లే మార్గంలో మహిళలు పెద్ద సంఖ్యలో గుమిగూడి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దారి పొడవునా మంగళహారతులతో నీరాజనాలు పలుకుతూ ఘన స్వాగతం పలికారు. 'థాంక్యూ సీఎం సర్' అంటూ నినాదాలతో తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నేతలు పలుచోట్ల బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీలలో ఒకటైన ఈ పథకాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా మహిళల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

## ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా?

**హైదరాబాద్:** హైదరాబాద్: ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా? అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. '' ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది'' అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.





## దశాబ్దం తర్వాత.. విద్యుత్ సంస్థల్లో నియామకాలు

అమరావతి : విద్యుత్ సంస్థల్లో దశాబ్ద కాలం తర్వాత ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వివిధ కేడర్లలో 9,849 ఖాళీలుండగా, వాటిలో 75% భర్తీ చేయనుంది. టెక్నికల్ కేడర్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్/అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈఈ/ఏఈ సివిల్, ఎలక్ట్రికల్, టెలికాం, ఐటీ), జూనియర్ ఇంజినీర్లు, నాన్ టెక్నికల్ కేడర్‌లో జూనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్లు, ఆపరేషన్, నిర్వహణ (ఓ అండ్ ఎం) కేటగిరీలో జూనియర్ లైన్‌మెన్, ఎనర్జీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వెంటనే భర్తీచేయాల్సిన పోస్టులను ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. 2014లో అప్పటి తెదేపా ప్రభుత్వం స్వల్పసంఖ్యలో ఖాళీలు భర్తీచేసింది. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో పోస్టుల భర్తీని పూర్తిగా నిలిపేసింది. పదోన్నతులు, పదవీవిరమణలతో చాలా పోస్టులు ఖాళీ అయ్యాయి. వివిధ కేడర్లలో 40% పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ సమస్యను ఉద్యోగసంఘాలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాయి. కూటమి ప్రభుత్వం మళ్లీ నియామకాలకు అనుమతించింది. సిబ్బందికి పదోన్నతుల వల్ల కేడర్ మారినా.. సీటు మారట్లేదు. కిందిస్థాయిలో ఏఈఈ, ఏఈ పోస్టుల భర్తీ దశాబ్దకాలంగా నిలిచిపోవడంతో నిబంధనల మేరకు సిబ్బందికి పదోన్నతులు కల్పించినా అక్కడే కొనసాగించాల్సి వస్తోంది. రెండు పోస్టుల విధులతో వారిపై పని ఒత్తిడి పెరిగింది. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినా.. వేగంగా పునరుద్ధరించలేకపోతున్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలో ఎలాగోలా నెట్టుకొస్తున్నా.. డిస్కంలో సమస్య ఎక్కువగా ఉంది. దీంతో నియామకాలు చేపట్టక తప్పదని అధికారులు గుర్తించారు.

**శిక్షణకు పంపలేని వైనం**

గత ఐదేళ్లలో వీటీపీఎస్, కృష్ణపట్నాల్లో ఒక్కొక్కటి 800 మెగావాట్ల చొప్పున రెండు కొత్త ప్రాజెక్టులు ఉత్పత్తిలోకి వచ్చాయి. వాటి అవసరాల మేరకు సిబ్బందిని నియమించకుండా ఉన్నవారినే సర్దుబాటు చేశారు. థర్మల్ ప్లాంట్లలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే వాటిని వెంటనే సరిదిద్దలేని పరిస్థితి. సిబ్బందిని శిక్షణ కోసం బయటి ప్రాంతాలకు పంపే ప్రక్రియ నిలిచింది.

## హక్కుల సాధనకు వ్యూహాత్మకంగా పాలన

**(మొదటిపేజీ తరువాయి)..** ముఖచిత్రాన్ని మార్చటంలో తెలంగాణ రాష్ట్రం కీలక భూమిక పోషించాలనేదే మా సంకల్పం. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ చరిత్రను తిరగరాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1.13 లక్షల కోట్లు వెచ్చించాం. రైతులను రుణ విముక్తి చేసి దేశంలోనే అత్యధిక పంటలు పండించే దిశగా ప్రోత్సహిస్తున్నాం. ఒక్క ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయబోతున్నాం. ఆడబిడ్డల సంక్షేమం, అభ్యున్నతికి రూ.46,689 కోట్లు సమకూర్చాం. యువతను రక్షించుకుంటేనే రాష్ట్రానికి భవిత అనే ఉద్దేశంతో ఉద్యోగ, ఉపాధికి పెద్దపీట వేస్తున్నాం. గత ఇరవై నెలల్లో 60వేల ఉద్యోగాలను భర్తీ చేశాం'' అని వివరించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, కలెక్టర్ అనుదీప్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష



హైదరాబాద్: తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఇన్నేళ్ల స్వతంత్ర భారతావనిలో కేసీఆర్‌లా అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులెత్తించిన నేత మరొకరు లేరని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 20 నెలల పాలనలోనే రాష్ట్రంలో మళ్లీ కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం తెలంగాణ భవన్‌లో జాతీయ పతాకాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం కేసీఆర్‌పై మహేంద్ర తోటకూరి రాసిన 'ప్రజాయోధుడు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రాజకీయ పార్టీ పెట్టాలని ఆలోచించడమే దుస్సాహసం అన్న రోజుల్లో కేసీఆర్ శూన్యం నుంచి సునామీ సృష్టించినట్టుగా తెరాసను పుట్టించారు. తెలంగాణ రానే రాదన్న అనుమానాలను పటాపంచలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. పదేళ్లలోనే అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా మార్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఎక్కడా లేనివిధంగా రైతుబంధు పథకం పెట్టి రూ.73 వేల కోట్లను... 70 లక్షల మంది రైతులకు అందించారు. కేసీఆర్ అప్పులు చేశారని రాహుల్‌గాంధీ నుంచి రేవంత్‌రెడ్డి వరకు చేస్తున్న తప్పుడు ప్రచారానికి చెంపదెబ్బలాంటి సమాధానాన్ని ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ప్రభుత్వాన్ని నడపడం చేతకాక, హామీలను అమలు చేయలేక.. అప్పుల పేరుతో కేసీఆర్‌ను కాంగ్రెస్ బద్నాం చేస్తోంది' అని కేటీఆర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్, మహమూద్ అలీ, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి సాటి లేదు, అభివృద్ధికి అడ్డు లేదు: సీఎం చంద్రబాబు

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు కీలక కానుకను ప్రకటించారు. ఇందిరా గాంధీ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ, మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ చారిత్రాత్మక రోజున తన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రజల ముందు ఉంచారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలవాలి అనే నినాదంతో 2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. వారి నమ్మకాన్ని నిలబెడుతూ, రాష్ట్రాన్ని పునర్నిర్మించడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నాం. మా ఏడాది పాలనలో సంక్షేమానికి సాటి లేదు, అభివృద్ధికి అడ్డు లేదు, సుపరిపాలనకు పోటీ లేదు. ఇది ఒక రికార్డ్, ఆల్ టైం రికార్డ్" అని సగర్వంగా ప్రకటించారు. ప్రధాన ఎన్నికల హామీలైన 'సూపర్ సిక్స్'ను సూపర్ హిట్ చేశామని చంద్రబాబు తెలిపారు. 'తల్లికి వందనం' పథకం కింద కోట్లాది తల్లులకు ఆర్థిక భరోసా కల్పించామని, 'ఎన్టీఆర్ భరోసా' ద్వారా 64 లక్షల మందికి ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. 'అన్నదాత సుఖీభవ' కింద 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,173 కోట్లు జమ చేశామని, 'దీపం' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు వృథాగా సముద్రంలోకి పోతున్న గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలిస్తామని, దీనివల్ల ఏ రాష్ట్రానికీ నష్టం వాటిల్లదని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా తరలివస్తున్నాయని, రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, దీని ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీని పూర్తి చేస్తున్నామని, భూయజమానులకు భద్రత కల్పిస్తూ 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దు చేశామని గుర్తు చేశారు.



# బొంతపల్లి మైత్రి డ్రగ్స్ పరిశ్రమపై రైతులు ఆగ్రహం

* **రసాయన జలాలను పంట పొలాల్లోకి వదలడంతో పంట నాశనమైందంటూ ఆందోళన**
* **సమస్య ఎన్నాళ్లు అంటూ పరిశ్రమ యజమాని నిలదీత**
* **పట్టించుకోని పరిశ్రమ యాజమాన్యం**

జిన్నారం(గుమ్మడిదల)ప్రజాస్ఫూర్తి 15:గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని మైత్రి డ్రగ్స్ రసాయన పరిశ్రమ వ్యవహార తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బొంతపల్లి వాడలోని మైత్రి డ్రగ్స్ పరిశ్రమ వ్యర్థాలను వర్షపు నీటితో కలిపి చుట్టుపక్కల రైతుల పంట పొలాల్లోకి వదులుతుండడంతో పచ్చని పంట పొలాలు నాశనమవుతూ తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు ఆరోపించారు. ఏళ్ల తరబడి ఈ సమస్యను ఎదుర్కొంటున్నప్పటికీ పరిశ్రమ యాజమాన్యం, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే రసాయన జలాలు బయటకు రాకుండా అరికట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం బాధిత రైతులు పరిశ్రమ గేటు ముందు భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ మైత్రి డ్రగ్స్ పరిశ్రమలోని కెమికల్ రసాయన వ్యర్థాలు తరచుగా తమ పొలాల్లోకి వదులుతున్నారని అన్నారు. ఈ సమస్య ఏళ్ల తరబడి కొనసాగుతుందని తెలిపారు. మైత్రి పరిశ్రమ పక్కనే గుమ్మడిదల గ్రామానికి చెందిన రైతుల వరి పంట పొలాలు వరి సాగు చేయడం జరిగిందని తెలిపారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి పరిశ్రమ నుండి రసాయన జలాలు భారీగా బయటకు రావడంతో వరి పంట పొలం పూర్తిగా కాలుష్య జలాలతో నిండి నాశనమైందని రైతులు ఆరోపించారు. ప్రతి ఏడాది వేసిన పంట పొలాలు ఈ కాలుష్య జలాలతో నాశనం అవుతుంది పంట నష్టం జరుగుతుంది అని పలుమార్లు పీసీబీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షపు నీటితో కలిసిన రసాయనాలు పంటలకు తీవ్రమైన నష్టం కలిగిస్తున్నాయని పంటను పండించలేక, జీవనోపాధి నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమస్యను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యకు పరిష్కారం చూపేవరకు ఆందోళనను కొనసాగిస్తామని హెచ్చరించారు. దాదాపు రెండు గంటల పాటు గేటు ముందు రైతులు కూర్చుని నినాదాలు చేశారు. రైతుల ఆందోళనపై అధికారుల స్పందించారు. వెంటనే సమస్య గురించి సమాచారం తెలుసుకున్న మండల తహసీల్దార్ పరమేశం, ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి పరిశ్రమ వద్దకు చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. రసాయన జలాలు పంట పొలాలకు వచ్చిన తీరును పరిశీలించారు. పరిశ్రమ ప్రతినిధులను పిలిపించి రైతులతో సమస్యపై చర్చించి విచారణ చేపట్టారు. వెంటనే పీసీబీ అధికారులకు సమాచారం అందించడంతో అక్కడ చేరుకున్న పీసీపీ అధికారులు పరిశ్రమ నుండి లే అవుట్ ద్వారా బయటికి వచ్చిన రసాన్ని జలలా ను శాంపిల్స్ స్వీకరించి ల్యాబ్ కు పంపారు. రైతులు చేస్తున్న ఆందోళన నేపథ్యంలో వ్యర్థ జలాలు పంట పొలాలకు వచ్చి నాశనమైందని రైతుల ఆరోపణల నేపథ్యంలో సంఘటన స్థలంలో అధికారులు విచారణ చేపట్టారు. పంచనామా నిర్వహించి నివేదిక రూపొందించి జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తహసీల్దార్ పరమేశం తెలిపారు.





రైతులకు నచ్చజెప్పి, సమస్యను తక్షణమే తగిన పరిష్కారం చూపిస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. పీసీబీ అధికారులు పరిశ్రమ వ్యర్థాలను స్వీకరించిన రిపోర్టు ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనంగా వరకాంతం జంగారెడ్డి జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలోని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వరకాంతం జంగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వరకాంతం జంగారెడ్డి కేక్ కట్ చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరకాంతం జంగారెడ్డి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవి టెక్నో స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు:

## జాతీయ పతాకాన్ని ఎగరావేసిన విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్




ప్రజాస్ఫూర్తి, జగద్గిరిగుట్ట : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్ పురి కాలనీలోని వైష్ణవి టెక్నో స్కూల్లో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైష్ణవి విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మొబైల్ వాడకం వల్ల ఉపయోగాలు, నిరుపయోగాల గురించి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు నగదు ను అందజేశారు. పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : సత్యవాణి విద్యానికేతన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లోని టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ మోడల్ హై స్కూల్ నకు శ్రీ మురళీధర్ (రిటైర్డ్ ప్రిన్సిపాల్) ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాని ఎగరవేశారు. సత్యవాణి విద్యా నికేతన్ హై స్కూల్ ఎస్ ఆర్ నాయక్ నగర్ పాఠశాల కు డాక్టర్. సూరా రవి చంద్రారెడ్డి (దీక్ష జూనియర్ కాలేజెస్ డైరెక్టర్) ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ విద్య తోపాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. పోరాట పటిమ, పట్టుదల క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉత్తములుగా ఎదగాలని ఆకాంక్షించారు . బానిస సంకెళ్ళ నుండి విముక్తి కలిగించిన స్వాతంత్ర అమర వీరుల త్యాగం మరువలేనిది అని అన్నారు. అనంతరం టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టీ. కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి దీప్తి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయరాజు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఠాగూర్స్ హై స్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : రంగారెడ్డి డివిజన్ గాంధీనగర్ ఠాగూర్స్ హై స్కూల్ లో 79వ సంవత్సర స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఠాగూర్ స్కూల్ కు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ జాతీయజండాలు చేతభూని స్కూలు పరిసర ప్రాంత కాలనీలలో వందేమాతరం, జై జవాన్ జై కిసాన్, భారత్ మాతాకీ జై నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ కేంద్రమంత్రి వర్యులు డాక్టర్. సముద్రాల వేణుగోపాలచారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుతోపాటు దేశభక్తిని కూడా పెంపొందించుకోవాలని దేశ సౌభాగ్యానికి,, సౌభ్రాతృత్వానికి ప్రతీకలుగా నిలవాలని, ముఖ్యంగా సెల్ఫోన్లకు, టీవీలకు, పనికిరాని విషయాలకు దూరంగా ఉండి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం రిటైర్డ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, డాక్టర్. ఆదినారాయణ మాట్లాడుతూ ఠాగూర్ హైస్కూల్లో విద్యను అభ్యసించుచున్న విద్యార్థిని విద్యార్థులు ఈ కంప్యూటర్ యుగానికి సంబంధించి కంప్యూటర్ సైన్స్ మాత్రమే కాకుండా అన్ని రంగాలలో ముందంజలో నిలవాలని సూచించాడు. దేశ ఆర్థిక పరిస్థితులలో చేదోడు వాదోడుగా ఉండాలని, చెడు సావాసాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నాడు. పాఠశాల కరస్పాండ్ సాయికుమార్ మాట్లాడుతూ ఎన్నో రకాల పనులు ఉన్నా ఎంతో దూరం నుండి పిలిచిందే తడవుగా విచ్చేసి మా విద్యార్థినీ విద్యార్థులకు మంచి విషయాలు తెలియజేసి వారి బంగారు భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుకోవాలో తెలియచేసిన పెద్దలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పమ్మిడి సాఫ్ట్వేర్ పై నైట్ ఇన్నోవేటివ్ కంపెనీ అధినేత కుమార్ , జిఎంకె ఫౌండేషన్ అధినేత పూర్వ విద్యార్థి మణికంఠ, బండారి నేహా, బండారి పూజ, పాఠశాల డైరెక్టర్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## నేతాజీ హై స్కూల్లో ఘనంగా 79వ స్వాత్రంత దినోత్సవ వేడుకలు

* **విద్యార్థులు మహనీయుల ఆశయాలను కొనసాగించాలి**
* **కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోదించాలి**
* **నేతాజీ స్కూల్ ప్రిన్సిపాల్ మహేష్ కుమార్**

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్: భాగ్యలక్ష్మి కాలనీలో ఉన్న నేతాజీ పాఠశాల లో ప్రిన్సిపాల్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో 79 వ స్వాత్రంత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రుల చేతుల మీద ఈ వేడుకలు నిర్వహించి, పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మహేష్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇంట్లో పిల్లలకు మహనీయుల గురించి చెప్తూ వాళ్లకు దేశం పట్ల భక్తిని పెంపొందించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్ పై దృష్టి పెట్టాలని అన్నారు. వన్ డే వందేమాతరం కాకుండ ప్రతిరోజు దేశ భక్తి కలిగిఉండలని, మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ, భవిష్యత్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన సూచించారు. కష్ట పడితే ఎంతటి విజమైన సాధిస్తామని, పిల్లలు దేశంలో గొప్ప స్థాయిలో విజయాలు సాధించలని కోరారు. పెరుగుతున్న టెక్నాలజీని సరైన మార్గంలో ఉపయోగించుకోవాలని లేకపోతే అనేక ఇబ్బందులు తలెత్తుతాయని దాని వల్ల పిల్లల భవిష్యత్ మధ్యంతరంగా నిలిచిపోతుందని పేర్కొన్నాడు. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిలల్లను పర్యవేక్షించాలని, పిల్లలకు మంచిదో చెడేదో చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లి దండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు చోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించారు. యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట పట్టణంలో వడ్డే ఓబన్న సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో , కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఆలేరు మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు..

## జాతీయ జెండా ఎగరవేసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేష్



రాజాపేట, ప్రజాస్ఫూర్తి: రాజపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం అసోసియేషన్ భవనం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోట మల్లారెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి అశోక్ ఇతర పాలకవర్గ సభ్యులు రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు రైస్ మిల్లర్స్ యజమానులు, సిబ్బంది, వ్యాపారస్తులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మార్త వెంకటేష్ తెలిపారు.

## ఉత్తమ ఏఈఓ గా అవార్డు అందుకున్న అంజయ్య




రాజాపేట, ప్రజా స్ఫూర్తి రాజపేట మండలంలో బొందుగుల క్లస్టర్ పరిధిలో ఏఈవోగా చక్కటి విధులు నిర్వహిస్తున్న ఆర్. అంజయ్య స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఏఈఓ అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు.

# సంస్కృతి పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




జగద్గిరిగుట్ట డివిజన్ కూన మహాలక్ష్మి నగర్ లోని సంస్కృతి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన మువ్వెనల జెండాను కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు కున మహాలక్ష్మి నగర్, రాజీవ్ గృహకల్ప ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవంలో పాల్గొన్న జెకె.శేఖర్ యాదవ్



ప్రజాస్ఫూర్తి,జగద్గిరిగుట్ట: అంజయ్య నగర్ లో రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జెకె. శేఖర్ యాదవ్ ఆవిష్కరించి స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరకాల సుధ,కంటెస్టెడ్ కార్పొరేటర్ మహేష్ యాదవ్,నాయకులు సురేష్ రెడ్డి, సిద్ధిరామిరెడ్డి, రాజేందర్ రెడ్డి, కుమార్ యాదవ్, రాజు యాదవ్, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్సాన్ పల్లిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అందోలు, ప్రజాస్ఫూర్తి: 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అందోలు మండల పరిధిలోని కన్సన్ పల్లి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ వద్ద స్పెషల్ ఆఫీసర్ బి. క్రిష్ణ, ముదిరాజ్ సంఘం వద్ద ఎం. ఈశ్వరయ్య, పల్లె దవఖాన, చర్చి అంగన్వాడి కేంద్రాలలో, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో, మువ్వన్నెల జాతీయ జెండాను ఎగర వేసి గీతా పాలన చేశారు. ఈ సందర్భంగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ బి. క్రిష్ణ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ కోసం కొట్లాడి తమ ప్రాణాలను సైతం అర్పించిన స్వతంత్ర సమరయోధులను ప్రతి యువతి యువకులు వారి స్ఫూర్తికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.అనంతరం ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు చిన్నారులు దేశభక్తి గీతాలను ఆలపించారు.స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పలువురు పెద్దలు తమ తమ ప్రసంగాలను విన్నవించారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన పలువురిని ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ మొరబోయిన కృష్ణ, మాజీ ఏంపిటిసి బాలయ్య, మహిళ సమాఖ్య వీఓఏ ఆర్. ఆంజనేయులు, నాయకులు మహిపాల్, యువకులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్: గాజులరామారం డివిజన్ మహాదేవపురంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశాడు. ఈ కార్యక్రమం నాయకులు మహేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎలక్ట్రిషన్ గా బండారి రజినీకాంత్




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన వేడుకలలో ఇల్లందు పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎలక్ట్రిషన్ బండారి రజినీకాంత్ కు ఉత్తమ ఎలక్ట్రిషన్ గా ప్రశంస పత్రాన్ని అందజేసిన ఐటీడీఏ పి ఓ పి రాహుల్.





## ఇల్లందు జగదంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

*** దిండిగాల రాజేందర్**

ప్రజాస్ఫూర్తి ఇల్లందు : 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు జగదంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ కలసి జాతీయ జెండా వేడుకల్లో పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమ నాయకులు దేవీలాల్ నాయక్ గారు, జాఫర్ హుస్సేన్, ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్, ఎండి జబ్బర్, చోటే మియా, వసంత, నారపాక వసంత్, ఘాజీ భాయ్, ఉద్యమ నాయకులు రామ్ లాల్ పాసి, మునుగంటి శివ, పాలడుగు రాజశేఖర్, రాచపల్లి శీను, ఎలమందల వాసు, కడకంచి వీరస్వామి, కిషన్ పాసి, కావేటి రమేష్, మాజీ కౌన్సిలర్ చీమల సుజాత, సామల రవితేజ, పరిక పల్లి రవి, రసూల్, గడ్డి శీను, సుందరగిరి శ్రీను, మానియా, నీర్జ, చిన్నారి, ఇమ్రాన్, రాజ్ కోటి, సర్దార్, మూలగండ్ల ఉపేందర్ రావు, మహిళా నాయకురాలు, బొబ్బి భాగ్య, మౌనిక, భాగ్యమ్మ లక్ష్మి, నారాయణమ్మ . బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పట్టణ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సెయింట్ మేరీస్ పాఠశాలలో ఇండిపెండెన్స్ వేడుకల్లో ఎమ్మెల్యే కూనంనేని

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: దేశంలో ఆర్థిక అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని, ఈ పరిస్థితు అధిగమించి అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సెయింట్ మేరీస్ పాఠశాల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు.




## పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- **శ్రీ మహావిష్ణువు దశావతారాలలో ఈ-చాంప్స్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:
స్థానిక నెహ్రూనగర్, పాల్వంచ నారాయణ పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థిని విద్యార్థుల కోలాహలాలతో ఘనంగా జరిగాయి. ఖమ్మం నారాయణ పాఠశాలల ఏజీఎం రాంకీ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాల పాల్వంచ శాఖ ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు మొదటగా అగ్ని, పృథ్వి, నాగ్, త్రిశూల్ హౌస్ విద్యార్థుల బృందం నుండి గౌరవ వందనం స్వీకరించి, త్రివర్ణపతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ వీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, మన భారతదేశ ప్రతిష్టను మరింత ఇనుమడింప జేసేందుకు నేటి తరం విద్యార్థులు కంకణం కట్టుకొని కృషి చేయాలనీ, ఆగస్టు 15వ తేదీ ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు అని ప్రపంచంలో ఎక్కడున్నా ప్రతి భారతీయుడు ఒక పండుగలా జరుపుకుంటారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తితో కూడిన పాటలు, ప్రసంగాలు, ఈ టెక్నో విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమంలో ఈ చాంప్స్ విద్యార్థులు మత్స్యావతారంలో భాస్వాన్ ,కూర్మావతారంలో జ్ఞాన దీపక్, వరాహావతారంలో గమని, నరసింహావతారంలో జైదీప్, వామనావతారంలో లలితేష్, పరశురామావతారంలో ప్రణీత్, రామావతారంలో సాయి చేతన్, కృష్ణావతారంలో దిశాల్, బుద్ధావతారంలో రెమో జోష్, కల్క్యావతారంలో సాయి వర్షిత్ శ్రీ మహావిష్ణువు దశావతారాలతో తమ అద్భుత ప్రతిభతో ఆహుతులను అలరించి, మరో ప్రపంచంలోకి తీసుకెళ్లారు. ఈకిడ్స్ విద్యార్థుల ఫాన్సీ డ్రెస్ పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు, అకడమిక్ డీన్ రామకృష్ణ , ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ , ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పద్మ, 10వ తరగతి ఇంచార్జి సుజిత్, ఉపాధ్యాయులు రమేష్ బాబు, దీప్తి, రవీంద్ర, ప్రసాద్, తేజస్వి, రహీమా, కళ్యాణి, శైలజ, శ్రీలత, ఉషా, అలియా, జాహ్నవి, ముస్కాన్, కావ్య, అఖిల, శ్రావణి, మహేష్ ఏవో వీరా, పీఈటి వినయ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు.




## అంజయ్య నగర్ లో జాతీయ జెండా ఆవిష్కరణ

ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అంజయ్య నగర్ లో రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఎగురవేశారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మృత్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరకాల సుధా గారు కాంటెస్ట్ కార్పొరేటర్ మహేష్ యాదవ్ గారు సురేష్ రెడ్డి గారు సిద్ధిరామిరెడ్డి గారు రాజేందర్ రెడ్డి గారు కుమార్ యాదవ్ గారు రాజు యాదవ్ గారు నాగరాజు యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు

## రావి నారాయణరెడ్డి నగర్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమ్యూనిటీ హాల్ వద్ద జాతీయ జెండాను కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సాతల గోపాల్ ఆవిష్కరించారు. ఈ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు. కే పరమేష్, జాయింట్ సెక్రెటరీ. ఎస్ మధు కిరణ్. సలహాదారులు. కే గోపి. ఎస్ ప్రసాద్. కే హనుమన్న. ఆర్గనైజర్స్ సిహెచ్ రాజు ,జి ఆనంద్, బి పాండురంగ కమిటీ సభ్యులు. ఎస్ నరసింహ. పి పాల్గుణరావు , వైకుంఠ, వైకుంఠ రావు,శివ, రాము, శంకర్ ,కే రవి, ఎం రాజు, లోహిదాస్, పోచయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ క్యాంప్ కార్యాలయం , ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ దేశభక్తి గీతాలు వినిపించాయి.



## రివ్వున ఎగిరిన మువ్వన్నెల జెండా

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలు, రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సేవా సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో, మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో, మండల రిసోర్స్ సెంటర్‌లో తదితర కార్యాలయాల్లో ఆయా అధికారులు జెండాలను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

## కుషాయిగూడలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సంబరాలు

ప్రజాస్ఫూర్తి, కాప్రా: కుషాయిగూడ బస్టాప్ వద్ద శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు గోపాల్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో చిన్నారుల వేషధారణ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దహిహాండీ వంటి ప్రత్యేక ఆకర్షణలు ఉంటాయని చెప్పారు. భక్తి, ఆనందాల నడుమ స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వైభవాన్ని మరింత మెరుగు పరచాలని ఆయన ఆకాంక్షించారు.



# ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారాలు






మేడ్చల్మల్కాజ్, ప్రజాస్ఫూర్తి: 10వ తరగతిలో .. ప్రయివేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలల్లో వసతుల కల్పన జిల్లా కలెక్టర్ మను చౌదరి. జిల్లాలో 202425 సంవత్సరంలో 10వ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఒక్కొక్కరి రూ. 10 వేల చొప్పున చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి, శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని గత సంవత్సరం పదవ తరగతిలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. జానం సోనీ, (579 మార్కులు), చీకటి త్రివేణి (572 మార్కులు), జెడ్పీహెచ్ఎస్, బాలికలు, మూసాపేట, కూకట్పల్లి మండలం, కుర్మరాజ్ కుమార్, (563 మార్కులు) ,సూరారం కాలనీ, కుత్బుల్లాపూర్, మండలం శీలంశెట్టి ఎస్. వి.ఎస్.ఎస్. సాయి విగ్నేష్ (561 మార్కులు), మల్కాజిగిరి లలో చదువుకున్న ఉత్తమ ఫలితాలు సాదించినందున విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేల చొప్పున మొత్తం రూ.40 వేల విలువగల చెక్కులను డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు. భవిష్యత్ లో మరింత శ్రమించి ఉన్నత చదువులు చదువుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.

## సమ సమాజ నిర్మాణం కోసం మనందరం పనిచేయాలి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి

* **మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆవరణలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు**




మేడిపల్లి ప్రజాస్ఫూర్తి: సమసమాజ నిర్మాణం కోసం పాత్రికేయులుగా మన కర్తవ్యాలను ముందుకు తీసుకుపోయేందు కృషి చేయాలని మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను ప్రెస్ క్లబ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు.అనంతరం ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కల్కూరి ఎల్లయ్య మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో మీడియా పాత్ర అమోఘమైందని పత్రిక విలువలను కాపాడేందుకు జర్నలిస్టులుగా మనం పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వడేమాను సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్,ఉపాధ్యక్షుడు చింత రమేష్,సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు,నిరుడు అంజన్ కుమార్,సభ్యులు ఎన్.రాము యాదవ్, వంగ శ్రీనివాస్ రెడ్డి, బూష గణేష్,శేరి కరుణాకర్ రెడ్డి,జంగా నరేందర్ యాదవ్, బైరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి.పి.ఎస్. వంపుగూడలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మెడ్చల్ జిల్లా కాప్రా మండలంలోని ఎం.పి.పి.ఎస్. వంపుగూడ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్.ఎం. ఎస్.ఎన్. పద్మావతి, ఉపాధ్యాయురాలు ఎల్. ఉమరాణి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. గ్రామ పెద్దలు పీసరి మల్ల రెడ్డి, పడమటి మల్లారెడ్డి, లక్ష్మణ, ప్రతాప్ రెడ్డి, పీసరి సురేందర్ రెడ్డి, శివరెడ్డి పాల్గొని విద్యార్థులకు దేశభక్తి సందేశాలు అందించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, బహుమతులు పంపిణీ చేశారు. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి.

## ఘనంగా చక్రిపురం కాలనీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




ప్రజాస్ఫూర్తి, కాప్రా: చక్రిపురం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. జాతీయ జెండాను అధ్యక్షులు గడ్డల పాండు ముదిరాజ్ ఆవిష్కరించగా, మహాత్ముని విగ్రహానికి పూలమాలలు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సోమసాని అశోక్, ఉపాధ్యక్షులు కొండారెడ్డి లాల్ సింగ్, కోశాధికారి జగన్మోహన్ రెడ్డి, ఉపకోశాధికారి యాకయ్య, సంయుక్త కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, ప్రచార కార్యదర్శులు ఎం. చంద్రారెడ్డి, వి. బ్రహ్మం మరియు కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కుతుబులాపూర్ ప్రెస్ క్లబ్ లో జాతీయ జెండా ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి: సూరారం లోని కుతుబులాపూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను మేడ్చల్ జిల్లా జర్నలిస్టు సంఘం , ( టి యు డబ్ల్యూ జే ) అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ఎగరవేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పి సాయి బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు స్వతంత్ర వేడుకల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రాజేందర్, కల్కి మూర్తి, కోశాధికారి శేషారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు గ్రంథాలు, మల్లేష్,




సైదులు, నాగబాబు, సుగ్రీవుడు, సంతోష్, శోభన్, శ్రీనివాస్, రవీందర్, పెంటయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి: శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని బాగ్అమీర్ వార్డ్ కార్యాలయం,మాధవరం కాలనీ కార్పొరేటర్ కార్యాలయం మరియు పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వెల్ఫేర్ సభ్యులు కాలనీ వాసులతో కలసి జాతీయ జెండాను ఎగురవేసిన గౌరవ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు గారు.



## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




* **జాతీయ జెండాను ఆవిష్కరించి,జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 08.30 గంటలకు జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పి రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి,అధికారులు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి మనకు సమకూర్చిపెట్టిన ఈ స్వాతంత్ర్య భారతదేశం నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని,ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు సమాజానికి మన వంతు సేవలను ఏ విధంగా అందజేయాలో గుర్తు చేస్తాయని అన్నారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతిఒక్కరిని సమానంగా చూడటం,ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్థకత అని అన్నారు.భిన్న భాషలు,భిన్న జాతులు,భిన్న మతాల కలయిక మన భారత దేశం అని,ఇన్ని విభిన్న సంస్కృతి,సాంప్రదాయలున్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సామరస్యం , ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని,భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు.ప్రతిఒక్కరూ తమ పనిని మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని,ప్రజలు పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని,మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్లు సీ.హెచ్ శ్రీనివాస్,ఇ. శ్రీనివాస్ డీసిఆర్బి సీఐ శ్రీనివాస్,కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్ , సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్టలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: జగద్గిరిగుట్ట డివిజన్ కునా మహాలక్ష్మి నగర్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటుచేసిన జాతీయ జెండాను మేడ్చల్ జిల్లా జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు గడ్డ మీది బాలరాజు ఎగురవేశారు. కార్యక్రమంలో స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మహంకాళి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎఫ్.సీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




ప్రజాస్ఫూర్తి, కాప్ర: ఎన్.ఎఫ్.సీ.లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రధాన అతిథిగా హాజరైన చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్ కపూర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సి.ఐ.ఎస్.ఎఫ్ కమాండెంట్ సమక్షంలో పరేడ్‌ను పరిశీలించారు. సి.ఐ.ఎస్.ఎఫ్ సిబ్బంది, ఎన్.ఎఫ్.సీ. అగ్నిమాపక విభాగం మరియు విద్యార్థులు మార్చ్‌పాస్ట్‌లో పాల్గొన్నారు. సి.ఐ.ఎస్.ఎఫ్ డాగ్‌స్క్వాడ్ మరియు స్పెషల్ టాస్క్ ఫోర్స్ డ్రిల్, ఎన్.ఎఫ్.సీ. ఫైర్‌సర్వీస్ సిబ్బంది అగ్నిమాపక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ కోమల్ కపూర్ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, అణుశక్తి శాఖ మరియు ఎన్.ఎఫ్.సీ. సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు, విజయాలను ప్రస్తావించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి కృషి చేయాలని ప్రోత్సహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి గీతాలు, నృత్యాలతో వేడుకలకు వన్నె తెచ్చారు.

## ఎస్ ఆర్ హై స్కూల్లో ఘనంగా 79 స్వాత్రంత దినోత్సవ వేడుకలు

* **విద్యార్థులు మహనీయుల ఆశయాలను కొనసాగించాలి..**
* **కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోదించాలి**
* **ఎస్ ఆర్ జోనల్ ఇన్చార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి**



ప్రజా స్ఫూర్తి నల్లగొండ : విద్యార్థులు మహనీయుల ఆశయాలను కొనసాగించాలిని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఎస్ ఆర్ స్కూల్ కాలేజ్ ల జోనల్ ఇన్చార్జ్ దోనాలా శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని స్థానిక ఎస్ఆర్ స్కూల్, పద్మజ్యోతి కాంప్లెక్స్ లో గల ఎస్ ఆర్ కళాశాలలో 79 స్వాత్రంత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ స్వతంత్ర వేడుకలలో ఏవో సరిత రెడ్డి, సతీష్ రెడ్డి,స్కూల్ ప్రిన్సిపల్ రూప, రాపోలు శ్రీజ, కళాశాల స్కూల్ ఉపాధ్యాయులు టీచర్లు, స్కూల్ కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలతో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం




ప్రజాస్ఫూర్తి, కాప్రా : కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను భజన్ మందిర్ బిల్డింగ్ వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను సాకారం చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జమ్మూ 'క్లౌడ్ బరస్ట్' ఘటన.. 60కి చేరిన మరణాలు

**జమ్మూకశ్మీర్ :** జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుందని, మరో 100 మందికి గాయాలైనట్లు సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ఓ భాజపా నేత తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్‌వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు.

## తండ్రిని కలిసేందుకు కుటుంబ సభ్యులతో వెళ్లిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు అమెరికా వెళ్లనున్నారు. అక్కడి కళాశాలలో కుమారుడిని చేర్పించనున్నారు. ఈ మేరకు ఆమె 15 రోజులు అమెరికాలో పర్యటిస్తారు. ఈ నేపథ్యంలో తండ్రి కేసీఆర్‌ను కలిసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి కవిత ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. తన కుమారుడికి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకోనున్నట్టు సమాచారం. కవిత అమెరికా పర్యటనకు ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు ఇప్పటికే అనుమతించింది.



## ట్రంప్-పుతిన్ సమావేశం.. కనీవినీ ఎరుగని భద్రత!

* **ట్రంప్-పుతిన్ కీలక భేటీకి వేదికగా అలస్కా**
* **వారం రోజుల వ్యవధిలోనే హడావుడిగా ఏర్పాట్లు**
* **యాంకరేజ్‌కు పోటెత్తిన వందలాది మంది సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు**
* **పర్యాటక సీజన్ కావడంతో హోటళ్లు, కార్లకు తీవ్ర కొరత**
* **ఒకరికి మించి ఒకరు.. అమెరికా-రష్యా ఏజెంట్ల మధ్య నువ్వానేనా అన్నట్టు ఏర్పాట్లు**

**అలస్కా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం జరగనున్న అత్యంత కీలక సమావేశానికి అలస్కాలోని యాంకరేజ్ నగరం వేదికైంది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఈ భేటీని ప్రకటించడంతో ఏర్పాట్ల కోసం అమెరికా అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారు. వందలాది మంది సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, భద్రతా సిబ్బందితో యాంకరేజ్ నగరం ఒక శత్రు దుర్భేద్యమైన కోటలా మారిపోయింది. ప్రస్తుతం అలస్కాలో పర్యాటక సీజన్ కావడంతో ఈ ఏర్పాట్లు అధికారులకు పెను సవాలుగా మారాయి. నగరంలోని హోటళ్లన్నీ నిండిపోవడం, అద్దెకు కార్లు దొరక్కపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కార్గో విమానాల్లో ప్రత్యేక వాహనాలను, కమ్యూనికేషన్ పరికరాలను, వైద్య సామాగ్రిని యాంకరేజ్‌కు తరలిస్తున్నారు. వందలాది మంది ఏజెంట్లు, సిబ్బంది నగరంలో మోహరించారు. ఈ శిఖరాగ్ర సమావేశం యాంకరేజ్‌లోని అతిపెద్ద సైనిక స్థావరమైన "జాయింట్ బేస్ ఎల్మెన్‌డార్ఫ్ రిచర్డ్‌సన్"లో జరగనుంది. ఈ సైనిక స్థావరానికి పటిష్టమైన భద్రత, నియంత్రిత గగనతలం ఉండటంతో పాటు, ప్రజలకు ప్రవేశం లేకపోవడం భద్రతాపరంగా కలిసివచ్చే అంశమని అధికారులు భావిస్తున్నారు. "ఇది పర్యాటక సీజన్ కావడంతో హోటళ్లు, కార్లకు కొరత ఉంది. సమావేశాన్ని సైనిక స్థావరంలో నిర్వహించడం వల్ల చాలా సమస్యలు తీరాయి" అని అలస్కా గవర్నర్ మైక్ డన్లీవీ తెలిపారు. ఈ సమావేశంలో భద్రతా ఏర్పాట్లు అత్యంత క్లిష్టంగా మారాయి. ఇద్దరు అగ్రనేతలకు వారి వారి దేశాల భద్రతా సిబ్బంది రక్షణగా ఉంటారు. అమెరికా గడ్డపై సమావేశం జరుగుతున్నందున, రష్యా భద్రతా సిబ్బందికి సమానంగా అమెరికా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఉంటారు. "ఒకరి తలుపు మరొకరు తెరవరు, ఒకరి వాహనంలో మరొకరు ప్రయాణించరు. సమావేశ గది బయట 10 మంది అమెరికన్ ఏజెంట్లు ఉంటే, మరోవైపు 10 మంది రష్యా ఏజెంట్లు ఉంటారు. ప్రతీ విషయంలోనూ గన్‌కు గన్, ఏజెంట్‌కు ఏజెంట్ అన్నట్లుగా సమానత్వం పాటిస్తారు" అని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఒక అధికారి వివరించారు. ఈ సమావేశం ఎంత హడావుడిగా ఖరారైందంటే, యాంకరేజ్‌కు చెందిన బ్యూ డిస్రో అనే ఒక రియల్టర్‌కు మొదట యూఎస్ సీక్రెట్ సర్వీస్ నుంచి, ఆ తర్వాత న్యూయార్క్‌లోని రష్యా కాన్సులేట్ నుంచి ఇళ్ల కోసం ఫోన్లు రావడం గమనార్హం. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా ఈ సమావేశం జరుగుతోందని, భూభాగాల మార్పిడి వంటి అంశాలు చర్చకు రావచ్చని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి పుతిన్ ఈ భేటీని ఉపయోగించుకోవాలని చూస్తున్నారు.

## పలు జిల్లాలకు ఇవాళ, రేపు భారీ నుంచి అతిభారీ వర్షసూచన



**హైదరాబాద్ :** అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే వీలుందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంటూ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణశాఖ వెల్లడించింది.

## తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం.. హాజరైన సీఎం రేవంత్

**హైదరాబాద్ :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు.







## మాదాపూర్‌లో అక్రమ ఫెర్టిలిటీ కేంద్రాల గుట్టురట్టు

**మాదాపూర్:** హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రాల గుట్టు రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

## ఫామ్‌హౌస్‌లో సోదాలు.. పోలీసుల అదుపులో 51 మంది విదేశీయులు

**మొయినాబాద్ :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారంలోని ఓ ఫామ్ హౌస్‌లో పోలీసులు దాడులు నిర్వహించారు. ఫామ్‌హౌస్‌లో ఉగాండా, కెన్యాతోపాటు మరో రెండు ఆఫ్రికన్ దేశాలకు చెందిన 51 మందిని గుర్తించారు. అక్కడ జరిగిన పార్టీలో డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో సోదాలు నిర్వహించిన పోలీసులు వారందర్నీ అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. "ఉగాండాకు చెందిన మమాస్ అనే మహిళ పుట్టిన రోజు పార్టీ నిర్వహించింది. వీసా గడువు ముగిసినప్పటికీ ఆమె ఇక్కడ అక్రమంగా నివసిస్తోంది. ఇప్పటి వరకు 65 బీర్లు, 20 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నాం. ఇమిగ్రేషన్



అధికారులను పిలిపించి వీసాలు సరైనవేవో కాదో చెక్ చేస్తున్నాం. పట్టుబడిన 51 మందిలో 12 మంది విద్యార్థులు ఉన్నారు. ఇమ్మిగ్రేషన్ అధికారుల తనిఖీలు పూర్తయిన తర్వాత డ్రగ్స్ టెస్టులు నిర్వహిస్తాం" అని డీసీపీ వెల్లడించారు.

## కేసీఆర్, కేటీఆర్‌కు సైనికుడిగా పనిచేస్తా: మాజీ ఎమ్మెల్యే

**హైదరాబాద్ :** 'సోషల్ మీడియాలో, టీవీ ఛానల్స్‌లో నాపై రూమర్స్ క్రియేట్ చేస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు పక్కదారి పట్టించేందుకు ఇలాంటి పుకార్లు లేపుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు వాటిని నమ్మొద్దు. బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు' అని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తానే గువ్వల బాలరాజును పంపినట్లు, మిగతా ఎమ్మెల్యేలను పంపిస్తానంటూ కథనాలు వస్తున్నాయని.. అవన్నీ తప్పుడు వార్తలే అని పేర్కొన్నారు. గతంలో వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు, ఎన్నో ఉన్నత పదవులు ఆశ చూపారని.. ప్రజల కోసం తాను పార్టీ మారలేదని తెలిపారు.



## తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





**హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి.

# గోల్డెన్ న్యూస్.. చౌక.. చౌక.!



**న్యూఢిల్లీ:** గోల్డ్ లవర్స్‌కి.. మరీ ముఖ్యంగా మహిళలకు ఎగిరి గంతేసే వార్త.. గత కొద్దిరోజులుగా బంగారం నేలచూపులు చూస్తోంది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు, ట్రేడ్ వార్ దాదాపుగా ముగింపునకు రావడం.. అలాగే యూఎస్ ఎకనామిక్ డేటా , ప్రొడ్యూసర్ ప్రైస్ ఇండెక్స్, ఫెడరల్ రిజర్వు రేట్ లాంటివి గోల్డ్ రేట్స్‌ను ప్రభావితం చేస్తున్నాయ్. గడిచిన నాలుగు రోజుల్లో 100 గ్రాముల ఏకంగా రూ. 18 వేల వరకు తగ్గింది. కృష్ణాష్టమి, వినాయక చవితి దగ్గర పడుతున్న తరుణంలో బంగారం కొనుగోలుదారులకు ఇది మంచి పరిణామం. ఇండిపెండెన్స్ డే సమయంలో బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతుండగా.. అటు వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గడిచిన రెండుల్లో సిల్వర్ రేట్స్ కేజీకి రూ. 1100 మేరకు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,01,490 కాగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 93,040గా ఉంది. అటు ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,340 ఉండగా.. 22 క్యారెట్ల 10 గోల్డ్ ధర రూ. 92,890గా ఉంది. ఇక బెంగళూరు, చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,340గా.. 22 క్యారెట్ల 10 గోల్డ్ ధర రూ. 92,890గా కొనసాగుతోంది. అలాగే హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,01,340గా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,890గా ఉంది.

### సిల్వర్ రేట్స్ ఇలా..

బంగారం ధరలు నేలచూపులు చూస్తుంటే.. వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కేజీపై వెండి ధర రూ. 1100 మేరకు పెరిగింది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో కేజీ వెండి ధర రూ. 1,16,100గా ఉంది. అలాగే హైదరాబాద్, కేరళ, చెన్నైలో కిలో వెండి ధర రూ. 1,26,100గా కొనసాగుతోంది. కాగా, పైన పేర్కొన్న ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఎప్పటికప్పుడు లేటెస్ట్ గోల్డ్ రేట్స్ కోసం 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## రూ.3 వేలకే ఫాస్టాగ్ వార్షిక పాస్..




**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఫాస్టాగ్ వార్షిక పాస్ ప్రారంభించింది. నేషనల్ హైవే మరియు నేషనల్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రయాణించే వాణిజ్యేతర వాహనదారులకు వార్షిక టోల్ పాస్‌ను ప్రవేశపెట్టింది. ప్రవేశపెట్టిన కొత్త వార్షిక పాస్ వాహనదారుల డబ్బు ఆదా చేసే గొప్ప మార్గం. ఆగస్టు 15 నుంచి అమల్లోకి వచ్చిన ఈ పాస్‌ను యాక్టివేట్ చేసుకోవడానికి రవాణా శాఖ 'రాజ్‌మార్గ్ యాత్ర' యాప్‌లో ప్రత్యేక లింక్ అందుబాటులో ఉంచింది. అంతేకాదు, భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ , రహదారి రవాణా, హైవే మంత్రిత్వశాఖ అధికారిక వెబ్‌సైట్లలో కూడా ఈ లింక్ దొరుకుతుంది. ఈ పాస్ ప్రత్యేకంగా కార్లు, జీపులు, వ్యాన్ వంటి వాణిజ్యేతర ప్రైవేట్ వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది.

కొన్ని నెలల కింద కేంద్ర రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీ ఈ పాస్ గురించి ప్రకటించిన సంగతి తెలిసిందే. టోల్ ఛార్జీ సగటు ధరను తగ్గించేందుకు ఈ పాస్ ఉపయోగపడుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాస్ ద్వారా వాహనదారులు సంవత్సరానికి లేదా 200 ట్రిప్పుల వరకూ (ఏది ముందైతే అది) జాతీయ రహదారులపై ప్రయాణించవచ్చు. ట్రిప్పు అంటే ఒక టోల్ గేట్ దాటటం. ఉదాహరణకు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడానికి 5 టోల్ గేట్లను దాటవలసి వస్తే అది 5 ట్రిప్పులుగా లెక్కిస్తారు. అదే దారిలో తిరుగుప్రయాణమైతే మళ్లీ 5 ట్రిప్పులు పూర్తవుతాయి. మొత్తంగా చూస్తే 10 ట్రిప్పులు పూర్తవుతాయి. పాత ఫాస్టాగ్ ఉన్నవారు దానినే వినియోగించి ఈ పాస్ యాక్టివేట్ చేసుకోవచ్చు. కొత్త ఫాస్టాగ్ కొనాల్సిన అవసరం లేదు.

### పాస్ ఎలా పొందాలి?

ఈ పాస్‌ను 'రాజ్‌మార్గయాత్ర' అనే మొబైల్ యాప్ లేదా వెబ్‌సైట్ నుంచి కొనుగోలు చేయవచ్చు. ఈ సందర్భంగా మీ వాహనం, అర్హత తనిఖీ చేస్తారు. తర్వాత రూ.3000 కార్డ్, నెట్ బ్యాంకింగ్) చెల్లింపు చేశాక యాక్టివేట్ అవుతుంది. పరిమితి లేదా సమయం ముగిసిన తర్వాత పాస్‌ను మళ్ళీ పునరుద్ధరించాల్సి ఉంటుంది. ఈ పాస్‌తో, టోల్ ఛార్జీల సగటు ఖర్చు రూ. 50 నుండి రూ. 15 కి తగ్గుతుంది. మరో ముఖ్య విషయం ఏంటంటే, ఈ వార్షిక పాస్ తీసుకోకపోయినా లేదా తక్కువ ట్రిప్పులు ప్రయాణించేవారు ప్రస్తుత ఫాస్టాగ్ విధానం ద్వారా సాధారణ టోల్ చెల్లింపులు కొనసాగించవచ్చు.

## జీఎస్టీ విధానంలో భారీ సంస్కరణలు!




**న్యూఢిల్లీ:** జీఎస్టీ విధానంలో భారీ సంస్కరణలు రాబోతున్నాయి. దీపావళి ముందే వీటి గురించి ప్రకటన వెలువడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో ప్రకటించారు. ఈ సంస్కరణలను దీపావళి బహుమతిగా పేర్కొన్నారు. జీఎస్టీకి సంబంధించి మూడు అంశాల్లో ఈ సంస్కరణలు చేపట్టబోతున్నట్టు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించిన ప్రణాళిక కూడా సిద్ధమైంది. త్వరలో జీఎస్టీ కౌన్సిల్ ఈ సంస్కరణలపై చర్చించనుంది. జీఎస్టీ విధానంలో వ్యవస్థాగత మార్పులు, పన్ను శ్లాబుల హేతుబద్ధీకరణ, జీఎస్టీ వ్యవస్థను వ్యాపారులకు మరింత సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సంస్కరణలు చేపట్టనున్నారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యంగా ముందుకెళుతున్న భారత్.. ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఈ సంస్కరణలు అవసరమని కేంద్రం భావిస్తోంది.

### వ్యవస్థాగత మార్పులు

ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్స్ పేరుకుపోయి ఇబ్బంది పడుతున్న వ్యాపారులకు సాంత్వన కలిగించి రీఫండ్ విధానాన్ని మరింత సరళతరం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీని వల్ల ఇన్‌పుట్ క్రెడిట్ వినియోగం వ్యాపారులకు ఇకపై మరింత సులభతరం కానుంది.

### పన్ను శ్లాబుల హేతుబద్ధీకరణ

పన్ను శ్లాబుల హేతుబద్ధీకరణ ద్వారా సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధమైంది. తద్వారా వస్తు వినియోగం పెరిగి ఆర్థికాభివృద్ధికి బాటలు పరచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుతమున్న ఐదు శ్లాబుల స్థానంలో స్టాండర్డ్, మెరిట్ పేరిట రెండే పన్ను శ్లాబులు తీసుకురానున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వ్యాపార నిర్వహణ మరింత సులభతరం చేసేందుకు చిన్న సంస్థలు, స్టార్టప్ రిజిస్ట్రేషన్‌ల విధానాన్ని మరింత సరళీకరించనుంది. మనుషుల జోక్యం వీలైనంతగా పరిమితం చేసేందుకు ప్రీ ఫిల్డ్ రిటర్న్ వంటి విధానాల్ని ప్రవేశపెట్టనుందని సమాచారం.

# 19న ఆసియా కప్ కోసం

# భారత జట్టు ఎంపిక

ఆసియాకప్‌లో భారత్‌ను నడిపించే నాయకుడు ఇతడే!
టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఖరారు
జట్టు ఎంపిక సమావేశానికి హాజరుకానున్న సూర్య
శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్‌లకు చోటుపై అనుమానాలు
టెస్టులపై దృష్టి పెట్టాలని జైస్వాల్‌కు సెలక్టర్ల సూచన
సంజూ శాంసన్, అభిషేక్ శర్మలతో కొత్త ఓపెనింగ్ జోడీ







**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 కోసం భారత క్రికెట్ జట్టు ఎంపికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. టీమిండియాలో అనూహ్య మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని, యువ స్టార్లు శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్‌లకు జట్టులో చోటు దక్కకపోవచ్చని తెలుస్తోంది. 19న ముంబైలో జరిగే సెలక్షన్ కమిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్టు బీసీసీఐ వర్గాల ద్వారా సమాచారం అందింది.

కొత్త ఓపెనింగ్ జోడీని పరీక్షించాలని సెలక్టర్లు భావిస్తుండటమే గిల్ ఎంపికకు అడ్డంకిగా మారినట్టు సమాచారం. సంజూ శాంసన్, అభిషేక్ శర్మలతో ఓపెనింగ్‌ను కొనసాగించాలని యాజమాన్యం యోచిస్తోంది. దీంతో టాప్ ఆర్డర్‌లో పోటీ తీవ్రంగా ఉండటంతో గిల్‌కు స్థానం కష్టంగా మారిందని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. మరోవైపు, ఇంగ్లండ్ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన యశస్వి జైస్వాల్‌ను ప్రస్తుతానికి టెస్ట్ క్రికెట్‌పైనే పూర్తి దృష్టి పెట్టమని సెలక్టర్లు సూచించినట్టు తెలుస్తోంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను కూడా టీ20 జట్టులోకి పరిగణనలోకి తీసుకోవడం లేదని వార్తలు వస్తున్నాయి.

మరోవైపు, గాయం నుంచి కోలుకుంటున్న టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఆసియా కప్‌లో జట్టుకు నాయకత్వం వహించడం దాదాపు ఖాయమైంది. స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ తర్వాత బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్న సూర్య ఇప్పటికే నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. జట్టు ఎంపిక సమావేశంలో పాల్గొనేందుకు సూర్యకుమార్ ప్రత్యేకంగా ముంబై వెళ్లనున్నాడు.

"ఆసియా కప్ కోసం భారత జట్టును 19న ముంబైలో ఎంపిక చేస్తారు. సమావేశం అనంతరం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జట్టు వివరాలను అధికారికంగా ప్రకటిస్తారు" అని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేశాయి. ఈ నేపథ్యంలో, యువ ఆటగాళ్లపై వేటు వేసి, కొత్త కూర్పుతో బరిలోకి దిగాలని సెలక్టర్లు భావిస్తున్నట్టు సమాచారం.

## భారత్‌కు విచ్చేస్తున్న ఫుట్‌బాల్ మాంత్రికుడు..!

**న్యూఢిల్లీ:** భారత్‌లోని క్రీడాభిమానులకు గుడ్‌న్యూస్. ఫుట్‌బాల్ మాంత్రికుడు క్రిస్టియానో రొనాల్డో త్వరలోనే ఇండియాకు వస్తున్నాడు. తన ఆటతో మన ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడీ లెజెండ్. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్ కోసం ఈ స్టార్ ఫార్వర్డ్ మనదేశం రానున్నాడు. శుక్రవారం ఆసియా ఫుట్‌బాల్ సంఘం లీగ్ డ్రాలను ప్రకటించింది. మలేషియా జట్టు కూడా ఉండడంతో ఈ వెటన్ ప్లేయర్ రాక అనివార్యం కానుంది. గ్రూప్ డీలో ఎఫ్‌సీ గోవా, అల్ జవ్రా ఎఫ్‌సీ (ఇరాక్), ఎఫ్‌సీ ఇస్తిక్లోల్(తజకిస్థాన్) జట్లు ఉన్నాయి. రొనాల్డో కెప్టెన్సీలో అద్భుత విజయాలు సాధిస్తున్న అల్ నస్రీ క్లబ్ సౌదీ ప్రో లీగ్‌లో మూడో స్థానంతో ఈ లీగ్‌కు అర్హత సాధించింది. ఐఎస్ఎల్ 2024/25 లీగ్ సీజన్‌లో గోవా టీమ్ రెండో స్థానంలో



రాజధాని కౌలాలంపూర్‌లోని ఏఎఫ్‌సీ హౌస్‌లో ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2025-26 సీజన్ డ్రా తీశారు. రొనాల్డో సారథ్యం వహిస్తున్న అల్ నస్రీ క్లబ్ గ్రూప్ డీలో ఉంది. అదే గ్రూప్‌లో ఇండియన్ సూపర్ లీగ్‌కు చెందిన ఎఫ్‌సీ గోవా నిలిచింది. మే నెలలో సూపర్ కప్‌లో విజేతగా నిలిచి ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది గోవా. అదే జోష్‌తో ఒమన్‌కు చెందిన అల్ సీబ్ జట్టును ఓడించి ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్‌లో ఆడే అవకాశం దక్కించుకుంది.

## స్విమ్మర్ ఇంట్లో నాలుగోసారి దోపిడీ..

### పద్మ శ్రీ, రాష్ట్రపతి అవార్డులు ఎత్తుకెళ్లారు..!

**న్యూఢిల్లీ:** స్విమ్మింగ్ క్వీన్ బులా చౌదరీ ఇంట్లో దొంగలు పడ్డారు. ఆమె ప్రతిభకు గుర్తింపుగా ప్రభుత్వం అందజేసిన పలు అవార్డులను ఎత్తుకెళ్లారు. ఇంటి వెనక తలుపు పగలగొట్టిన దొంగలు నాలుగోసారి ఆమె ఇంట్లోకి చొరబడ్డారు. విలువైన వస్తువులతో పాటు పద్మ శ్రీ, రాష్ట్రపతి అవార్డులను తీసుకెళ్లిపోయారు. ఈతకొలనులో మెరిసి ఆమె సాధించిన పలు స్వర్ణ, రజత, కాంస్య పతకాలను కాజేశారు. ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

కోల్‌కతాలో నివసించే బులా హుగ్లీ సమీపంలో ఉన్న హింద్‌మోటార్‌లోని తమ పూర్వీకుల ఇంటికి తరచూ వెళ్తుంటుంది. అయితే.. శుక్రవారం ఆమెకు చెందిన ఇంట్లో దొంగతనం జరిగిందని సోదరుడు డొలాన్ చౌదరీ ఆమెకు చెప్పాడు. ఇప్పటికే మూడుసార్లు చోరీ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశాం. కొన్నిరోజులు ఇంటి సమీపంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత వాళ్లు పట్టించుకోలేదు. తాజాగా మరోమారు దొంగలు బీభత్సం సృష్టించారు. పోలీసుల వైఫల్యంతోనే దొంగలు రెచ్చిపోతున్నారు అని డొలాన్, బులా ఆరోపించారు. దొంగతనం వార్త తెలియగానే నార్త్ ఉత్తరపర పోలీసులు బులా ఇంటికి చేరుకున్నారు.

తొమ్మిదేళ్లకే జాతీయ స్థాయిలో

స్విమ్మర్‌గా ఎన్నో రికార్డులు నెలకొల్పిన బులా 1970లో హుగ్లీలో జన్మించింది. చిన్న వయసు నుంచే ఈతపై ఆసక్తి పెంచుకున్న ఆమె తొమ్మిదేళ్లకే జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ఆరు గోల్డ్ మెడల్స్ సాధించి అందర్నీ



ఆశ్చర్యపరిచింది. పన్నెండేళ్లు వచ్చే సరికి సీనియర్ లెవల్ పోటీలకు అర్హత సాధించింది బులా. ఈత కొలనులో చేప పిల్లలా దూసుకెళ్లే ఆమె 1982 కామన్‌వెల్త్ పోటీల్లో రిలే టీమ్‌కు ఎంపికైంది. 2005లో ఐదు ఖండాల్లోని సముద్రాల్లో ఈదిన బులా అరుదైన రికార్డు నెలకొల్పింది. ఆమె ప్రతిభకు పట్టం కడుతూ భారత ప్రభుత్వం అర్జున అవార్డు, పద్మ శ్రీతో పాటు రాష్ట్రపతి పురస్కారాన్ని అందజేసింది.

# జులపాల జుట్టుతో జట్టులోకి..

### సారథిగా 3 ఐసీసీ ట్రోఫీలు..

### ఝార్ఖండ్ డైనమైట్ జర్నీ ఇది..!

**ఝార్ఖండ్:** భారత క్రికెట్‌లో మహేంద్ర సింగ్ ధోనీ పేరు చిరస్మరణీయం. కెప్టెన్‌గా మహీ భాయ్ మరెవరికీ సాధ్యం కాని రికార్డులు నెలకొల్పాడు. కపిల్ దేవ్ తర్వాత టీమిండియాకు వన్డే వరల్డ్ కప్ అందించిన రెండో సారథిగా చరిత్రకెక్కాడు ధోనీ. అంతేకాదు తొలి ఎడిషన్ పొట్టి ప్రపంచకప్‌ను భారత జట్టుకు అందించి 'జయహో నాయకా' అనిపించుకున్నాడీ ఝార్ఖండ్ డైనమైట్. హెలిక్యాప్టర్ షాట్‌ను క్రికెట్‌కు పరిచయం చేసిందీ ఇతడే. ఐసీసీ ట్రోఫీల్లో మన జట్టు బలాన్ని చూపించిన తాలా.. సరిగ్గా ఐదేండ్ల క్రితం ఇదే రోజు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. తన హయాంలో జట్టుకు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించిన ధోనీ.. 2019లో తన కెరీర్ ముగించాడు. ఇంగ్లండ్ ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్ కప్ సెమీ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓటమి తర్వాత ఈ క్షణంలో నా కెరీర్ ముగిసింది అని అభిమానులకు షాక్ ఇచ్చాడీ వెటరన్ ప్లేయర్. 1929 నుంచి నేను రిటైర్ అయినట్టుగా భావించండి అని ఒకే ఒక వ్యాఖ్యంలో ఆటకు వీడ్కోలు పలికాడీ దిగ్గజం. కివీస్ నిర్దేశించిన లక్ష్య ఛేదనలో జట్టును గెలిపించేందుకు శాయశక్తులా పోరాడాడు ధోనీ. అర్ధ శతకం బాదిన అతడు రవీంద్ర జడేజాతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు.

అయితే.. మార్టిన్ గప్తిల్ విసిరిన మెరుపు త్రోకు రనౌట్‌గా వెనుదిరిగాడు. అంతే టీమిండియా ఓటమి ఖాయమైంది. అయ్యో.. టీమ్‌ను ఫైనల్ చేర్చలేకపోయాననే బాధతో ఆ క్షణమే



అంతర్జాతీయ క్రికెట్‌కు అల్విదా పలకాలని మనసులో డిసైడ్ అయ్యాడు మహీ భాయ్. ఈ విషయాన్ని 2020 ఆగస్టు 15న అధికారికంగా వెల్లడించాడు. ఓవైపు వికెట్ కీపర్‌గా.. మరోవైపు విధ్వంసక ఆటగాడిగా, ఏడో స్థానంలో ఫినిషర్‌గా ఇలా ఎన్నో బాధ్యతల్ని సమర్థంగా నిర్వర్తించాడు ధోనీ. తన హెలిక్యాప్టర్ షాట్లతో అభిమానులను అలరించిన ఈ స్టార్ ఆటగాడు వన్డేల్లో 10,773, టెస్టుల్లో 4,876, టీ20ల్లో1,617 పరుగులు సాధించాడు.

### టికెట్ కలెక్టర్‌గా పని చేస్తూనే..

ఝార్ఖండ్ నుంచి యావత్ భారతం గర్వించదగ్గ క్రికెటర్‌గా ఎదిగాడు ధోనీ. కుటుంబానికి అండగా ఉండేందుకు టికెట్ కలెక్టర్‌గా పని చేస్తూనే.. భారత సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు ధోనీ. జులపాల జుట్టుతో 2004లో బంగ్లాదేశ్‌పై వన్డే మ్యాచ్‌తో అరంగేట్రం చేసిన అతడు.. ఏడాది తర్వాత టెస్టు మ్యాచ్ ఆడాడు. సుదీర్ఘ ఫార్మాట్ కంటే వన్డేలతోనే పేరు తెచ్చుకున్న ధోనీ శ్రీలంకపై (183), పాకిస్థాన్‌పై (148) సెంచరీలతో విరుచుకుపడడాన్ని అభిమానులు ఇప్పటికీ మర్చిపోలేరు.

టీమిండియా సారథిగా 2007లో బాధ్యతలు చేపట్టిన ధోనీ.. అదే ఏడాది భారత జట్టుకు తొలి టీ20 వరల్డ్ కప్ అందించాడు. ఆపై సొంతగడ్డపై 2011లో వన్డే వరల్డ్ కప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ సాధించి పెట్టాడు. ఐపీఎల్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఐదు ట్రోఫీలు కట్టబెట్టిన నాయక శిఖరం ధోనీ. వయసు పైబడుతున్నా ఫ్రాంచైజీ కోసం మైదానంలోకి దిగుతున్న తాలా.. వచ్చే సీజన్‌లో ఆడడంపై సందిగ్ధత కొనసాగుతోంది.





# వెంకీ, త్రివిక్రమ్ కాంబో

### పూజా కార్యక్రమాలతో ప్రారంభం

**టాకీస్:** 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ చాలా రోజుల తర్వాత తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్‌ని ఇచ్చాడు. తన తదుపరి చిత్రం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నట్లు- ప్రకటించాడు. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ ప్రాజెక్ట్ పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకుంది. వెంకటేశ్ సోదరుడు సురేష్ బాబు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు- తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్‌ను మొదలుపెట్టబోతుండగా ప్రాజెక్ట్‌కి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు- చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

### హరిహర వీరమల్లుకు

# నష్టాల దెబ్బ

### జీఎస్టీ కోసం బయ్యర్ల ఆందోళన




**టాకీస్:** పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి దాదాపు రూ.100 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పక్కనబెడితే ఈ మూవీ ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేకపోయింది అనే విషయం ప్రస్తుతం బయ్యర్లలో ఆందోళన కలిగిస్తుంది. దీంతో ఈ సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని ఎవరు భరిస్తారు అనే చర్చ ఇప్పుడు టాలీవుడ్ లో మొదలైంది. విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి హరిహర వీరమల్లు దాదాపు రూ. 100 కోట్ల బిజినెస్‌ని జరిపినట్లు- సమాచారం. అయితే ఈ రూ.100 కోట్లకి జీఎస్టీ కింద సుమారు రూ. 18 కోట్లు- చెల్లించాల్సి ఉంటుంది. సినిమా విడుదలై హిట్ అయితే పెద్దగా ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోరు.

# 'కిష్కిందపురి' టీజర్ రిలీజ్



**టాకీస్:** బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'కిష్కిందపురి'. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు కౌశిక్ పెగళ్ళపాటి దర్శకత్వం వహిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇటీవలే ఉండిపోవే నాతోనే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయగా.. ఆకట్టుకుంటుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. సువర్ణమాయ రేడియో స్టేషన్.. ఆకాశవాణి తలుపులు తెరవబడ్డాయి డైలాగ్స్‌తో ఆకట్టుకున్న ఈ సినిమా టీజర్ హారర్ థ్రిల్లర్‌తో రాబోతున్నట్లు అర్థమవుతుంది.

# బిపాసాపై గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్

## క్షమాపణలు చెప్పిన మృణాల్ ఠాకూర్

**టాకీస్:** మృణాల్ ఠాకూర్ ఈ మధ్య వరుస కాంట్రవర్సీల్లో ఇరుక్కుంటోంది. మొన్ననే ధనుష్ తో డేటింగ్ అంటూ వార్తల్లోకి ఎక్కింది. అది నిజం కాదంటూ ఎట్టకేలకు క్లారిటీ- ఇచ్చింది. ఇప్పుడు ఆమె పాత వీడియోపై తెగ కాంట్రవర్సీ నడుస్తోంది. దానిపై తాజాగా క్షమాపణలు చెప్పింది. గతంలో బిపాసా బసు మీద చేసిన పాత వీడియో వైరల్ కావడంతో మృణాల్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇన్ స్టాలో పోస్టు పెట్టింది మృణాల్. తాను 19 ఏళ్ల వయసులో అలా మాట్లా డానని.. అప్పుడు తెలివి తక్కువగా మాట్లాడినట్టు- ఒప్పకుంది. అప్పుడు నాకు పెద్దగా తెలియదు. అసలైన అందం అంటే ఏంటో ఇప్పడే నాకు తెలుస్తోంది. అది చాలా విలువైంది. మనసుతో చూసే దాంట్లోనే అందం ఉంటుంది. కంటితో కాదు. అప్పుడు తప్పగా మాట్లాడాను అని నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందని అనుకోలేదు అంటూ క్షమాపణలు చెప్పింది మృణాల్. అసలు విషయం ఏంటంటే.. మృణాల్ 19 ఏళ్ల వయసులో ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై సె-టైర్లు వేసింది. బిపాసా బసు కంటే తానే అందంగా ఉంటానని చెప్పింది. బిపాసా కండలు తిరిగిన మగవారిలాగా ఉంటు-ందని.. ఆమె కంటే తాను బెటర్ అంటూ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. బాలీవుడ్ సెలబ్రిటీ-లు మృణాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపాసా కూడా ఫైర్ అయింది.









## రజనీ మాస్ పవర్‌తో తొలిరోజు వసూళ్లు అదుర్స్

టాకీస్: సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం కూలీ, రజనీ మాస్ పవర్ తోడవడంతో మొదటి రోజు వసూళ్లు అదరగొట్టింది. మొదటి రోజు కలెక్షన్స్ పరంగా చూస్తే రజనీకాంత్ కూలీ మూవీకి ఇండియాలో రూ. 65 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చాయి. ఇందులో తమిళ్ నుంచి రూ. 45 కోట్లు, తెలుగు నుంచి రూ. 15 కోట్లు, హిందీలో రూ. 4 కోట్లకు పైగా వచ్చినట్టు- ట్రేడ్ అంచనా వేసింది. అయితే కూలీ మేకర్స్ అయిన సన్ పిచర్స్ రూ. 151 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్టు- అఫీషియల్‌గా ప్రకటించింది. ఈ వసూళ్లతో మరో రికార్డు క్రియేట్ చేసాడు రజనీ. ఇప్పటి వరకు తమిళ సినిమా చరిత్రలో మొదటి రోజు హయ్యెస్ట్ గ్రాస్ కలక్షన్స్ రాబట్టిన సినిమాగా కూలీ రికార్డ్ సొంతం చేసుకుంది. రజనీకాంత్ రికార్డ్స్ క్రియేట్ చేయడమే కాదు రికార్డ్స్ బద్దలు కొడతాడు అని తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేసారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.